క్లుప్తంగా

## ఎస్‌ఐ ప్రసాద్‌కు సన్మానం



ఎస్‌ఐని సన్మానిస్తున్న శ్రీనివాస్ రెడ్డి

త్రిపురారం : మండల నూతన ఎస్‌ఐగా ప్రసాద్ ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. దీంతో శుక్రవారం మాజీ ఎంపీపీ గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్‌రెడ్డి మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ ప్రసాద్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నలికంటి బాలకృష్ణ, సోషల్ మీడియా కన్వీనర్ జయక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ



పండ్లు పంపిణీ చేస్తున్న పతాంజలి యోగా గురువు

మిర్యాలగూడ టౌన్ : మండలంలోని అవంతిపురంలో గురుసాయి వృద్ధాశ్రమంలో శుక్రవారం ధ్యానమండలి గురూజీ భిక్షమయ్య సతీమణి స్వర్గీయ సూర్యకుమారి మాతాజీ వర్ధంతి సందర్భంగా యోగా క్లబ్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు పాలిశెట్టి లక్ష్మయ్య, రాజయ్య, సుర్యారావు, గోవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు, మోహన్‌రెడ్డి, అనంతరెడ్డి పాల్గొన్నారు.

## భగవద్గీత శ్లోకాలపై పోటీలు



విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న నిర్వాహకులు

కొండమల్లేపల్లి : శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా త్రైత సిద్ధాంతం ప్రభోద సేవా సమితి నల్లగొండ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో వివిధ పాఠశాలల విద్యార్థులకు భగవద్గీత శ్లోకాలపై పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన ఎస్.సాత్విక్, ఎం.విద్య, ఈ.కిరణ్‌లకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం భగవద్గీత ప్రాధాన్యతను విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక నల్లగొండ కమిటీ అధ్యక్షుడు పగిడిమర్రి వెంకటేశం, సభ్యులు మేకల శ్రీనివాసులు, మేకల చంద్రమౌళి, చక్రాధర్, పరమేశ్ పాల్గొన్నారు.

## ఘనంగా వరలక్ష్మి వ్రతం

త్రిపురారం : శ్రావణ మాసంలో హిందువులకు పవిత్రమైన వరలక్ష్మి వ్రతాలు మండలంలోని నిడమనూరు మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు దేవాలయాల్లో మహిళలు ఉపవాస దీక్షలతో అభిషేకాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. పలువురు తమ ఇళ్లల్లో పూజారుల సమక్ష్యంలో వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు.

## అట్టహాసంగా బాలికల క్రీడా పోటీలు

మఠంపల్లి : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి బాలికల క్రీడా పోటీలు శుక్రవారం రెండవ రోజు అట్టహాసంగా జరిగాయి. పోటీలను గురుకుల ప్రిన్సిపాల్ మంజుల ప్రారంభించారు. అండర్- 14 విభాగంలో కబడ్డీ విజేతగా రఘునాథపాలెం విద్యార్థులు, వాలీబాల్ విజేత మాంట్‌ఫోర్డు పాఠశాల, ఖోఖో పోటీలో విజేతగా గురుకుల పాఠశాల విద్యార్థులు నిలిచారు. అండర్- 17 విభాగంలో కబడ్డీలో విజేతలుగా గురుకుల పాఠశాల మఠంపల్లి, వాలీబాల్‌లో సెయింటాన్స్ పాఠశాల మఠంపల్లి, ఖోఖో పోటీలో మఠంపల్లిలోని గురుకుల పాఠశాల విద్యార్థులు గెలిచారు. కార్యక్రమంలో గురుకుల వైస్ ప్రిన్సిపాల్ వాణి, హెచ్‌ఎంలు శేషిరెడ్డి, మౌలానా, ఎస్‌జీఎస్ మండల సెక్రటరీ ఎస్.వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు, పీఈటీలు బాల్‌రెడ్డి, సతీష్, పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా తాత్కాలిక వంతెన

- నిలిచిన వాహన రాకపోకలు
- పూర్తికాని నూతన బ్రిడ్జి పనులు
- తాత్కాలిక బ్రిడ్జిని పటిష్టంగా నిర్మించాలని కోరుతున్న ప్రజలు



అధ్వానంగా ఉన్న తాత్కాలిక వంతెన

త్రిపురారం : కాంట్రాక్టర్ నిర్లక్ష్యపు పనుల కారణంగా తాత్కాలిక వంతెన ప్రమాదకరంగా మారింది. దీంతో వాహనదారులు నానాఅవస్థలు పడాల్సిన పరిస్థితి తలెత్తి వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. మండల కేంద్రం నుంచి కుక్కడం వెళ్లె రహదారి డబుల్ రోడ్డుగా మార్చిన తరువాత బాబుసాయి పేట వద్ద తుంగపాడు బోందంపై నూతన బ్రిడ్జి నిర్మించడానికి అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనలో సుమారు రూ. 2 కోట్ల నిధులు కేటాయించారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల 20నెలలుగా బ్రిడ్జి నిర్మాణ పనులు మందకొండిగా సాగుతున్నాయి. సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. గత వర్షాకాలంలో సైతం తాత్కాలిక వంతెన తెగి సుమారు 15రోజులు పాటు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. అయినా పట్టించుకోవడంలేదు. ఈ రహదారిలో డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్, విశాఖ పరిశ్రమలు, టీఎస్ మోడల్ స్కూల్, కస్తూరిబా గాంధీ పాఠశాల, కృషి విజ్ఞాన కేంద్రం, ప్రొఫెసర్ జయశంకర్ వరి పరిశోధన స్థానం ఉండడంతో పాటుగా మిర్యాలగూడ, త్రిపురారం, ముకుందాపురం పాఠశాల వాహనాల రాకపోకలతో నిత్యం రద్దీగా ఉంటుంది.భారీ వాహనాలు సైతం తిరుగుతుంటాయి.

**ఎక్కువైన నీటి ప్రవాహం**

రద్దీగా ఉండే రహదారిలో బ్రిడ్డి నిర్మాణ పనులకు తాత్కాలికంగా నిర్మించిన వంతెన నాణ్యతగా నిర్మించలేదు. దీంతో ఎప్పుడూ ప్రమాదం జరుగుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పక్కనే పెద్దదేవులపల్లి చెరువు ఉండటంతో నిత్యం నీటి ప్రవాహం అధికంగా ఉంటుంది. రెండు రోజుల నుంచి వర్షాలు కురుస్తుండటంతో వంతెన పూర్తిగా దెబ్బతిన్నది. ఇప్పటికైనా అధికారులు పట్టించుకొని బ్రిడ్జి నిర్మాణ పనులు సత్వరమే పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు. తాత్కాలిక రోడ్డు పటిష్టంగా నిర్మించాల్సిన అవసరం ఉంది.

# పరిసరాలు శుభ్రంగా ఉంచాలి



రెడ్డికాలనీలో పారిశుద్ధ్య పనులు పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్

మిర్యాలగూడ టౌన్ : మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో పరిసరాలు శుభ్రంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీలోని 20వ వార్డు రెడ్డి కాలనీ, 25వ వార్డు సంతోష్‌నగర్ తదితర ప్రాంతాల్లో తెల్లవారుఝామున నిర్వహించే పారిశుద్ధ్య పనులు ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మురుగ కాల్వల్లో పూడిక తీత పనులను చేపట్టి మురుగునీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. ప్రజలు ఏమైన వస్తువులు ఉంటే డస్ట్ బిన్నులో వేయాలి కానీ డ్రైయినేజీలో వేస్తే మురుగునీరు నిల్వ ఉండి రోడ్లపైకి ప్రవహిస్తుందన్నారు. దోమల నియంత్రణకు ఫాగింగ్, నిల్వ ఉన్న నీటిలో ఆయిల్ బాల్స్ వేయనున్నట్లు తెలిపారు. అదే విధంగా పట్టణంలోని అన్ని వార్డుల్లో పారిశుద్ధ్య పనులు వేగవంతంగా సాగుతున్నాయన్నారు. ఆయన వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటరణలతో జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

## ‘ఓపెన్’ విద్యార్థులకు ఉపకార వేతనాలు

హుజూర్‌నగర్ : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా దూర విద్యను అభ్యసించే ఎస్సీ ఎస్టీ, బీసీ, దివ్యాంగ విద్యార్థులకు ప్రభుత్వం నుంచి ఉపకార వేతనాలు ఇప్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ఆ యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ధర్మానాయక్ తెలిపారు. శుక్రవారం హుజూర్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. గృహిణులు, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు, వ్యాపారులు దూర విద్య ద్వారా వారి ఉన్నత విద్యా లక్ష్యాలను చేరుకోవచ్చని అన్నారు. అనంతరం యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ సుధారాణి ఫోన్ ద్వారా స్టడీ సెంటర్ కౌన్సిలర్స్‌తో మాట్లాడారు. సమావేశంలో యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సునిత, ప్రిన్సిపాల్ బి.శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# ప్రతి గ్రామం ఉద్యమ కేంద్రం కావాలి

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



కిషన్‌రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే జూలకంటి

మిర్యాలగూడ అర్బన్ : ప్రజాసమస్యల పరిష్కారం కోసం ప్రతి గ్రామం ఉద్యమ కేంద్రంగా మారాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలం తక్కెళ్లపాడు గ్రామంలో నిర్వహించిన మైనం కిషన్‌రావు 34వ వర్ధంతి సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. తోపుచర్ల పిరకాలో బడుగు బలహీన వర్గాల ఉన్నతికి, భూస్వాములు, భూర్జ్వాలకు వ్యతిరేకంగా ప్రజారైతాంగ పోరాటు నిర్వహించిన నాయకుడు కిషన్‌రావు అని గుర్తు చేశారు. కిషన్‌రావు పోరాట స్ఫూర్తిని ఉద్యమ నాయకత్వాన్ని తట్టుకోలేని భూస్వాములు అతి కిరాతకంగా ఆయనను పొట్టన పెట్టుకున్నారన్నారు. కిషన్‌రావు ఆశయ సాధన కోసం రైతాంగం, సామాన్య ప్రజానీకం ఎర్రజెండాను చేతబట్టి ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేశ్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవినాయక్, నాయకులు చైగాని సీతారాములు. రొండి శ్రీను, పాదూరి గోవర్ధన, రాగిరెడ్డి మంగారెడ్డి, మంగమ్మ, వెంకన్న, వెంకగేశ్వర్లు, వినోద్, నాగయ్య, లింగయ్య, రాములు, నర్సయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైద్యారోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి



వైద్య సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ శ్రీనివాస్

మిర్యాలగూడ అర్బన్ : సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న తరుణంలో వైద్యారోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్‌ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్ సూచించారు. మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డ అర్బన్ హెల్త్ సెంటర్‌ను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి ఓపీ రికార్డు, సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. యూపీహెచ్‌సీలో అందిస్తున్న వైద్యసేవలు, సిబ్బంది పనితీరుపై ఆరాతీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యంగా వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ గీతావాణి, యూపీహెచ్‌సీ డాక్టర్ సంజయ్, కలీం, నాగమ్మ, చైతన్య తదితరులున్నారు.

# గణేశ్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి



మిర్యాలగూడ అర్బన్ : శాంతి కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ కె. రాజశేఖరరాజు



అడవిదేవులపల్లి : మాట్లాడుతున్న ఎస్‌ఐ శేఖర్

మిర్యాలగూడ అర్బన్ : గణేష్ ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో సోదరభావంతో నిర్వహించుకోవాలని మిర్యాలగూడ డీఎస్పీ కె.రాజశేఖర రాజు అన్నారు. శుక్రవారం పట్టణంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పలు మతాల పెద్దలతో నిర్వహించిన నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం గణేష ఉత్సవాల సందర్భంగా తీసుకునే చర్యలు, ఏర్పాట్లు వంటి వాటిపై వారి సలహాలను విన్నారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్, టూ టౌన్ సీఐలు కరుణాకర్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

త్రిపురారం : గ్రామాల్లో గణేష్ ఉత్సవాలను సామరస్యంగా నిర్వహించుకోవాలని త్రిపురారం ఎస్‌ఐ వై ప్రసాద్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు, గ్రామాల ప్రజలకు గణేష్ ఉత్సవాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రతి గణేష్ మండపాన్ని పోలీస్ నిబంధనల ప్రకారం ఆన్‌లైన్ చేసుకోవాలని, ప్రతి విగ్రహాన్ని జియో ట్యాగింగ్ చేసి నంబర్ కేటాయిస్తామన్నారు. చర్చి, మసీద్‌లకు సమీపంలో గణేష్ విగ్రహాల ఏర్పాటులో జాగ్రత్తలు పాటించాలన్నారు. డీజేలకు అనుమతి లేదని, శోభాయాత్రకు ఎలాంటి అల్లర్లు లేకుండా చూసుకోవాలన్నారు. ప్రతి గ్రామంలోని మండపాలు పోలీసుల పర్యవేక్షణలో ఉంటాయని, నిబంధనలు అతిక్రమిస్తే నిర్వాహకులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్ రెడ్డి, త్రిపురారం మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు పానుగోటీ హరీష్, బీఆర్‌ఎస్ మైనార్టీ అధ్యక్షుడు షేక్ దస్తగిరి, బైరం కృష్ణ, కటకం మల్లి ఖార్జున్, యాదయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

**కులమతాలకు అతీతంగా..**

అడవిదేవులపల్లి : మండలంలో ప్రశాంతంగా వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించుకోవాలని అడవిదేవులపల్లి ఎస్‌ఐ శేఖర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన వినాయక చవితి సందర్భంగా నిర్వహించిన పీస్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. మండల ప్రజలకు కులమతాలకు అతీతతంగా భక్తి శ్రద్ధలతో ప్రశాంతమైన వాతవరణలో పండుగలను నిర్వహించుకోవాలన్నారు. ఈ సమావేశంలో పలువురు ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

**ప్రశాంత వాతావరణలో జరుపుకోవాలి**

పెద్దవూర : యువత ఎలాంటి ఘర్షణలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో గణేశ్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకోవాలని ఎస్‌ఐ వీరబాబు అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల గణేష్ మండపాల నిర్వాహకులతో శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో అవగాహన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పప్పు యాదగిరి గౌడ్, రావుల శ్రీను, వెంకన్న, మహ్మద్‌హాజీ తదితరులు పాల్గొన్నారు.



పెద్దవూర : మాట్లాడుతున్న ఎస్‌ఐ వీరబాబు

**మండపాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి**

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : వినాయక విగ్రహ మండపాల ఏర్పాటు చేసేవారు అనుమతి కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఎస్‌ఐ శ్రీను నాయక్ అన్నారు. శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో జిల్లా ఎస్పీ ఆదేశాలమేరకు అన్ని గ్రామాల నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడి పలు సూచనలు చేశారు. విగ్రహాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు ముందస్తుగా అనుమతి తీసుకోవాలని సూచించారు. ఎలాంటి ఘర్షణలకు తావివ్వకుండా ప్రభుత్వం నియమ నిబంధల ప్రకారం నిమజ్జనాన్ని పూర్తిచేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అల్వాల మాజీ సర్పంచ్ పెంకీసు పాపిరెడ్డి, అంజి, శ్రీను పాల్గొన్నారు.

# అర్హులైన రైతులందరికీ రుణమాఫీ



మిర్యాలగూడ టౌన్ : రైతుల వివరాలు సేకరిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

హాలియా : అర్హులైన రైతులందరికీ ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందని ఏడీఏ వెంకటరవీందర్ అన్నారు. అనుముల మండలంలోని అనుములలో శుక్రవారం మండల వ్యవసాయ అధికారి సరిత ఆధ్వర్యంలో రుణమాఫీ కానీ రైతు కుటుంబాల గుర్తింపు సర్వే నిర్వహించారు. ఈ సర్వేను హాలియా ఏడీఏ వెంకటరవీందర్ పరిశీలించి మాట్లాడారు. అర్హులైన రైతులందరికీ ప్రభుత్వం రూ.2లక్షల వరకు రుణమాఫీ చేస్తుందని, రైతులు ఆందోళన చెందవద్దన్నారు. రుణమాఫీ కానీ, వర్తించని రైతులు అందుబాటులో ఉండి వివరాలు ఇవ్వాలని కోరారు. రుణమాఫీ కానీ రైతుల వివరాలు సేకరించి సీఎల్‌డబ్ల్యూ యాప్‌లో నమోదు చేస్తున్నట్లు తెలిపారు. రుణమాఫీ కాని రైతులు పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్‌కార్డు జీరాక్స్‌లు, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ ఫారం నింపి మండల వ్యవసాయ అధికారులకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు కల్యాణ్, అరవింద్, నాగయ్య తదితరులు ఉన్నారు.

మిర్యాలగూడ టౌన్ : మండలంలోని బి. అన్నారం గ్రామంలో శుక్రవారం రుణమాఫీకి సంబంధించిన రైతు కుటుంబ సభ్యుల వివరాలు వ్యవసాయ శాఖ అధికారి సైదానాయక్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ప్రత్యేక యాప్‌లో అప్‌లోడు చేయనున్నట్లు తెలిపారు. ఆయన వెంట వ్యవసాయ విస్తరణ అధికారి ఎం. రమేష్, రైతులు తదితరులున్నారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎంసీ కోటిరెడ్డి

త్రిపురారం : నాగార్జున సాగర్ నియోజక వర్గ వ్యాప్తంగా మండలాల్లోని పలు గ్రామాలకు చెందిన 40 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ. 11,21,500 చెక్కులను మండల ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్సీ కోటిరెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్యం చేయించుకోలేని స్థితిలో ఉన్న వారికి వైద్య ఖర్చుల కోసం ప్రభుత్వం సీఎం రిలీఫ్‌ఫండ్ పథకంతో ఆదుకుంటుందన్నారు. సీఎం రిలీఫ్‌ఫండ్ పథకం నిరుపేద కుటుంబాలకు వరంలాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో త్రిపురారం మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర్లు, శ్యాంసుందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ, శ్రీనివాస్, కొటిరెడ్డి, వెంకట్ రెడ్డి, యాదయ్య పాల్గొన్నారు.

## బీజేపీ పట్టణ అధ్యక్ష పదవికి రాజీనామా

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ పట్టణ బీజేపీ అధ్యక్ష పదవికి కంకణాల నాగిరెడ్డి శుక్రవారం రాజీనామా చేశారు. ఈ మేరకు పార్టీ జిల్లా అధ్యక్షుడికి ఆయన రాసిన రాజీనామా లేఖను విడుదల చేశారు. పార్టీలో పలువురి తీరుతోనే రాజీనామా చేయాల్సివచ్చిందని తెలిపారు.

## విష జ్వరాల నుంచి ప్రజలను కాపాడాలి

హుజూర్‌నగర్‌రూరల్ : అంటు వ్యాధులు, విష జ్వరాల నుంచి ప్రజలను కాపాడాలని సీపీఎం మండల కార్యదర్శి పోషణబోయిన హుస్సేన్ కోరారు. మండలంలోని అమరవరంలో విష జ్వరాల బారిన పడిన వారిని ఆయన శుక్రవారం పరామర్శించి మాట్లాడారు. గత నెల రోజులుగా విష జ్వరాలు ప్రబలి డెంగీ, మలేరియా, టైఫాయిడ్, చికున్‌గున్యా జ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా నివారించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గ్రామాల్లో పారి శుద్ధ్య పనులు, శానిటేషన్ చేయించడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆరోపించారు. తక్షణమే గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట ఆ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి షేక్ ఖాసీం, సైదా, సీతారాములు, పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 2న కలెక్టరేట్ ఎదుట ధర్నా



సమావేశంలో మాట్లాడుతున్న బంటు వెంకటేశ్వర్లు

మిర్యాలగూడ అర్బన్ : నిత్యావసర వస్తువుల ధరలను అదుపులో ఉంచాలని కోరుతూ సెప్టెంబర్ 2న కలెక్టరేట్ ఎదుట చేపట్టనున్న ధర్నాలో కార్యకర్తలు అధిక సంఖ్యలో పాలొగని విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని సీపీఐ నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అడ్డుఅదుపులేకుండా పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఒంటెద్దు పోకగడలకు పోతున్న బిజేపి ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దామరచర్ల , వేములపల్లి మండల కార్యదర్శులు లింగానాయక్, జిల్లా యాదగిరి, నాయకులు రామలింగం, వల్లంపట్ల వెంకన్న, దాసర్ల దుర్గమ్మ, షమీం, సైదమ్మ, గువ్వల వెంకటయ్య, చింతమల్ల రాములు, రహీం తదితరులు పాల్గొన్నారు.

డిండి : సెప్టెంబర్ 2వ తేదిన నిత్యావసర సరుకుల పెంపునకు నిరసనగా సీపీఐ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్ద నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి శ్రీరామదాసు కోరారు. కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై ధర్నాను విజయవంతం చేయాలని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## బీజేవైఎం పట్టణ నూతన కార్యవర్గం ఎన్నిక



బాషిపాక శివశంకర్, అధ్యక్షుడు



వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి

మిర్యాలగూడ టౌన్ : భారతీయ జనతా యువమోర్చా(బీజేవైఎం) పట్టణ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం బీజేపీ పట్టణ అధ్యక్షుడు తుమ్మలపల్లి హన్మంతరెడ్డి, బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి చిల్లంచర్ల అభిరామ్‌లు ప్రకటించారు. పట్టణ బీజేవైఎం అధ్యక్షుడిగా బాషిపాక శివశంకర్, పధాన కార్యదర్శిగా పెద్దబోయిన వెంకటరమణ, శివలను నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలోనే బీజేవైఎం పూర్తి కమిటీని నియమించి యువమోర్చాతో పాటు పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. తమ నియామకానికి అన్ని విధాలుగా సహకరించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాస్‌రావు, జిల్లా ఉపాధ్యక్షులు రేపాల పురుషోత్తంరెడ్డి, పట్టణ బీజేపీ అధ్యక్షుడు తుమ్మలపల్లి హన్మంతరెడ్డి, బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి చిల్లంచరల అభిరామ్, బంటు సైదులు, సత్యప్రసాద్‌లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి



చింతపల్లి : సమావేశంలో మాట్లాడుతున్న కర్నాటి సురేష్

దేవరకొండ : రానున్న రోజుల్లో క్షేత్రస్థాయిలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు అన్నారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కర్నాటి సురేష్, జిల్లా కార్యదర్శి వస్కుల సుధాకర్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరసింహా, పట్టణ అధ్యక్షుడు అంజయ్య, నేతాళ్ల వెంకటేష్, జల్దా భాస్కర్, రెడ్డి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి : ప్రతి గ్రామంలో బీజేపీ సభ్యత్వ నమోదు చేయించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేశ్ అన్నారు. శుక్రవారం సభ్యత్వ నమోదు వర్క్‌షాప్ ఆ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు శివర్ల రమేశ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు గోపిడి అనిల్ రెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా కార్యదర్శి వెన్నం, శేఖర్, మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు క్రాంతి రెడ్డి, గంగుల వెంకటయ్య, బీజేవైఎం మండల అధ్యక్షుడు కుందెళ్ల శ్రీశైలం యాదవ్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గజ్జె అభినవ్‌గౌడ్, అంజి, పలకుర్ల రాజు, గడ్డి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

**బీజేపీ సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలి**

గుర్రంపోడు : మండలంలోని ప్రతి బూత్‌లో 200 సభ్యత్వాలు నమోదు చేయించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సుంకిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శనివారం గుర్రంపోడులో నిర్వహించిన బీజేపీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. పార్టీ కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మామిడి వినోద్‌కుమార్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి ఐతరాజు నాగరాజు, నాయకులు రామకృష్ణ, లాలయ్య, వెంకటాపుర శ్రీనివాస్, వెంకటేష్. పవన్ కల్యాణ్, నగేష్, రవి. పరుశరాం, నరేష్ పాల్గొన్నారు.